మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

పాఠశాలలను పరిశీలించిన ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం

రికార్డులను పరిశీలిస్తున్న బృందం

మెదక్ అర్బన్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: ఎఫ్ ఎల్ఎన్ రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం బుధ వారం నవాబ్పేట, గోల్కొండ బాలుర ఉన్నత పాఠశాలలు, హవేళిఘనపూర్ మండలంలోని బూర్గుపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, రా జిపేట ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ రికార్డులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈబృందంలో రాజిరెడ్డి, వరాల ప్రశాంత్ కుమార్, బృం గి ప్రసన్న, మండల విద్యాధికారి నీలకంఠం, మెదక్ మండల నోడల్ అధికారి వరప్రసాద్, హవేళిఘ నపూర్ నోడల్ అధికారి మధు మోహన్, జిల్లా రిసోర్స్ పర్సన్ రామకృష్ణ పాల్గొన్నారు.

దేవాలయ భూమి అక్రమణకు గురికాకుండా చూడాలి

తహశీల్దార్కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

ఛేర్యాల,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: శభాష్గూ డెం గ్రామ శివారులో ఉన్న శ్రీవీరభద్ర స్వామి దేవాలయ భూమి అక్రమణకు గురి కాకుండా చూడాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్తో పాటు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వే నెం.705/ఏలో ఉన్న దేవా ల య భూమిని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలతో భూమిని వారిపేరా రాయించుకున్నారని తిరిగి దేవాలయానికి చెందే విధంగా చూడాలని తహశీల్దారును కోరారు. సర్పంచ్ స్వప్న, దేవాలయ కమిటీ చైర్మన్ జి.కనకయ్య, ఉపసర్పంచ్ కనకయ్య పాల్గొన్నారు.

అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న టిపిసిసి సభ్యులు వై నరోత్తం

దబుల్ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు

టిపిసిసి సభ్యులు వై నరోత్తం

జహీరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: డబుల్ బెడ్ రూం ఇండ్ల కొరకు 25వేల మంది నిరుపేదలు ధరఖాస్తులు చేసుకుంటే నిర్మా ణం పూర్తయిన కేవలం 312 ఇండ్లను అధికంగాద అధికార పార్టీ నేతలు అమ్ముకున్నారని టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆరోపిం చారు. బుధవారం నరోత్తం హోతి(కే) గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ హోతి(కే)లో 660 ఇండ్ల నిర్మాణం చేపట్టినా నేటికి అవి అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. అసంపూర్తి ఇండ్లను లాటరీ పద్ధతిలో కేటాయించేందుకు అధికారులు దొడ్డిదారులను వెతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో 2018లో ఇండ్ల నిర్మాణం ప్రారంభించినా నేటికి అవి పూర్తికాకపోవడం ప్రభు త్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గతంలో కేటాయించిన 312 ఇం డ్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయని విచారం వ్యక్తం చేశా రు.ఇండ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాక అర్హులైన వారికి కేటా యించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు యం మో హన్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, ఎంపి టిసి సభ్యులు సుదర్శన్రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మైనోద్ది న్, పిఎసిఎస్ డైరెక్టర్ జెట్టప్ప, చెంగల్ జైపాల్ పాల్గొన్నారు.

మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

నిందితుల రిమాండ్

విలేకరులకు వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ దేవారెడ్డి

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ సమీపంలో జరిగిన మహిళ హత్య కేసును పట్టణ పోలీసులు బుధవారం ఛేదించారు. ఏసీపీ చల్లా దేవరెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం కొండాపూర్కు చెందిన ఓ మహిళతో కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం ఇస్సానగర్కు చెందిన బోదాసు లింగంతో గత 17 యేండ్ల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. భార్య భర్తల మధ్య గొడవలు జరగడంతో గత కొంత కాలంగా ఎవరి గ్రామంలో వారు ఉంటున్నారని తెలిపారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం బోదాసు లింగం తన భార్యను మంచిగా చూసుకుంటానని సిద్దిపే టకు తీసుకవచ్చినట్లు వివరించారు. తాగుడుకు బానిసైన లింగం డబ్బులు లేకపోవడంతో ఈనెల 18న భార్యను కొమిరి చంద్రశేఖర్ అనే వ్యక్తితో వ్యభిచారం చేయించడానికి తెలిపారు. వచ్చిన డబ్బుల విషయంతో గొడవకు దిగినట్లు పేర్కొన్నారు. లింగం తన భార్య వెంట్రుకలు పట్టుకొని నేలకేసి కొట్టి గొంతు నులిమి చంపినట్లు వివరించారు. ఈ మేరకు లింగం,చంద్రశేఖర్లను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. హత్య కేసును ఛేదించిన పట్ట ణ సీఐ బిక్షపతి, ఎసిఐ నరసింహారావు, క్రైం పార్టీ సిబ్బంది కనకరావు, రాజు, భూమలింగంలను ఏసీపీ అభినందించారు.

దుబ్బాక ఏరియా ఆసుపత్రిలో మరో అరుదైన ఘనత

ఒకే రోజు 16 ఆపరేషన్లు : డాక్టర్ హేమరాజ్ సింగ్

దుబ్బాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఏరియా ఆసుపత్రిలో మరో అరుదైన ఘటన చోటుచేసు కుంది. బుధవారం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హేమరాజ్ సింగ్, డాక్టర్ అనిత, డాక్టర్ రాఘవేంద్రల ఆధ్వర్యంలో ఒకే రోజు 16 ఆపరేషన్లు చేయగా 10 మంది గర్భిణీ స్త్రీలకు, ఆరోగ్య శ్రీ కింద మరో ఆరుగురికి ఆపరేషన్లు చేసి అరుదైన రికార్డు సృష్టిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హేమరాజ్ సింగ్ మాట్లాడు తూ దుబ్బాక పరిసర ప్రాంతాల ప్రజలు ఎలాంటి అనారోగ్య సమ స్యలు ఉన్న ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యుల సేవలు వినియో గించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనవసరంగా ప్రైవేట్ ఆసు పత్రిలకు వెళ్లి డబ్బులు వృధాగా ఖర్చుపెట్టుకొవదన్నారు. ఎలాంటి ఆపరేషన్లు అయిన ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతేనే ఆపరేషన్లు ఆరోగ్య శ్రీ ద్వారా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ల అనంతరం పిల్లలను మీడియకు చూపుతున్న దృశ్యం

పొద్దుతిరుగుడుకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు

నేడు పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం
సమీకృత మార్కెట్ యార్డుకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతంలో పొద్దుతిరుగుడు పండిచే రైతుల ఎక్కువగా ఉండడంతో వారి సౌకర్యర్థం అయా మార్కెట్ యార్డులలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఈనెల 23న ప్రారంభించనున్నారు. సిద్దిపేట, గజ్వేల్ మార్కెట్ యార్డులలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్రావును రైతులు కోరారు. దీంతో అయన వెంటనే స్పందించి సిఎం కెసిఆర్, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్రెడ్డి దృష్టికి తీసుకెళ్లిగా సిద్దిపేట, గజ్వేల్ మార్కెట్ యార్డులలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సిద్దిపేట, గజ్వేల్ మార్కెట్ యార్డులలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నందుకు అయా మార్కెట్ కమిటీల చైర్మన్లు మచ్చ విజితవేణుగోపాల్రెడ్డి, మాదాసు శ్రీనివాస్లు మంత్రి హరీష్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పొద్దుతిరుగుడు పం టకు క్వింటాల్కు రూ.6400 మద్దుతు ధర చెల్లించనున్నారు. రైతులు 9 శాతం తేమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు.

నేడు సమీకృత మార్కెట్ యార్డుకు శంకుస్థాపన

జిల్లా కేంద్రంలో రోజు రోజుకూ పెరుగుతున్న జనాభా అవసరాల దృష్ట్యా మరో సమీకృత మార్కెట్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో మెదక్ రోడ్డులో రైతు బజారు. కరీంనగర్ రోడ్డులో సమీకృత మార్కెట్ యార్డులు ఉన్నాయి. రైతు బజారులో వినియోగదారులకు నాణ్యమైన తాజా కూరగాయలు లభిస్తుండగా సమీకృత మార్కెట్ యార్డులో నాన్ వెజ్-వెజ్ కూరగాయలు లభిస్తున్న విషయం తెలిసిందే!. ఈ సమీకృత మార్కెట్ యార్డులలో చేపల అమ్మలకాల కోసం ప్రత్యేక స్టాల్స్ ఉన్నాయి. సమీకృత మా ర్కెట్ యార్డు ప్రజలకు సకాలంలో సేవలు అందిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొం దింది. ఈ క్రమంలో 2020 డిసెంబర్ 10న సిద్దిపేటకు విచ్చేసిన సిఎం కెసిఆర్ మరో సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే!. దీంతో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు గతంలోనే నిధు లు మంజూరు వచ్చాయి. హైదారాబాద్ రోడ్డులోని బిజెఆర్ చౌరస్తా సమీపంలోని జిల్లా పరిషత్ కార్యాలయం అవరణలో ఉన్న ఖాళీ స్థలం ఒక ఎకరం 4 గుంటల్లో జీ ప్లేస్ వన్ సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. సమీకృత మార్కెట్ యా ర్డు మొదటి అంతస్తులో 30 దుకాణా సముదాయాలు, ఈనెల 23న సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి మంత్రి హరీష్రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ సమీకృత మార్కెట్లో నాన్ వెజ్-వెజ్ లభించనున్నాయి.



సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణ నమూన చిత్రం

మౌనం వీడండి.. ఫిర్యాదులు చేయండి

మహిళల భద్రతకు భరోసా ఇస్తాం : ఎస్పీ

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మహిళలు, బాలి కలు మౌనం వీడాలని, తాము వేదింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, మహిళల భద్రతకు భరోసాగా ఉంటామని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ అన్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కేంద్రం సంగారెడ్డి వారు ఫోక్సో చట్టం అమలు, నేరవిచారణపై ఎస్హెచ్ఓలకు, స్టేషన్ రైటర్స్లకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కళ్యాణ మండపంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భరో సా కేంద్రం అదనపు ఎస్పీ అశోక్, టెన్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమతా రఘువీర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం రమణకుమార్ మాట్లాడుతూ పా ఠశాల, కళాశాలల్లో భరోసా కేంద్రం ద్వార మహిళలపై జరు గుతున్న నేరాల నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. పిల్లల వ్యవహార తీరుపై(టీవి వీక్షించడం, సెల్ ఫోన్ వినియోగం) తల్లిదండ్రులు నిఘా వేసి ఉంచాల న్నారు. ఫోక్సో కేసులలో నాణ్యమైన నేర విచారణ త్వరితగతిన పూర్తి చేసి తుది నివేదికను రెండు నెలల్లో కోర్టుకు సమర్పించాల న్నారు. లైంగిక దాడులకు గురైన బాధితుల వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. భరోసా కేంద్రం అదనపు ఎస్పీ అశోక్ మాట్లాడుతూ ఫోక్సో కేసులలో నేర విచారణ ఏ విధంగా చేయా లి, భాదిత మహిళలతో మాట్లాడేతీరుపై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై వివరించారు. భరోసా కేంద్రం టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ ఫోక్సో కేసుల నివా రణకు పోలీసులు మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చాలని సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం కుదిరేలా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి ఉషా విశ్వనాథ్, పటాన్చెరువు, జహీరాబాద్, నారాయణఖేడ్ డిఎస్పి లు భీమ్రెడ్డి, రఘు, కె వెంకట్రెడ్డి, బాలాజీ, డిసిఆర్బి జిల్లా సీఐలు, ఎస్ఐలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి మొక్కలను పరిశీలించిన కలెక్టర్

మొక్కల వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజర్షిషా

కొల్చారం, ఫిబ్రవరి22 ప్రభాతవార్త:

మండల కేంద్రమైక కొల్చారం గ్రామంలోని మెదక్-హైదరాబాద్ రహదారి (ఎన్హెచ్-765డీ)కి ఇరువైపులా ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో నాటిన మొక్కలను బుధవారం జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా పరిశీలించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడు తూ మొక్కలకు ఎప్పటికప్పుడు నీళ్ల పట్టి సంరక్షించాలన్నారు. మొ క్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీడీవో గణేష్రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో మహిపాల్రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, గ్రామ కార్యదర్శి అంజయ్య, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలతోనే అభివృద్ధి : శ్రీరామ్చక్రవర్తి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

హుస్నాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బిజెపి నేత రాష్ట్ర మాజా హౌజ్ఫెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు.బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ఆఫీస్రోడ్డులో ఇంటింటికి తిరిగి కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం స్ట్రీట్ కార్నన్ సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన ఆయన మాట్లా డు తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకే శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుతం దేశంలో ఆన్లైన్లో మనీ ట్రాన్స్ఫర్ అత్యధికంగా జరుగడం హర్షిం చదగ్గ విషయమన్నారు.బిజెపి పాలనలో దేశానికి ఎప్పుడూ లేని విధంగా గౌరవం దక్కిందని గుర్తుచేశారు.బేటీ బజావో,బేటి పడావో పథకం ద్వార కాన్పు అయిన మహిళలకు కు కేంద్ర ప్రభుత్వం 6వేల ఆర్థిక సహాయాన్ని,రాష్ట్రంలో మరో ఆరు వేలు కలిపి రాష్ట్ర ముఖ్య మం త్రి కేసీఆర్ కిట్ పేరిట 13వేలు అందిస్తామని హామీ ఇచ్చి మూడేండ్లు గడుస్తున్నా అంది చడం లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో దళితులకు అందిస్తున్న దళిత బంధు పథకం అర్హుల కు అందడం లేదని,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మరిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఏవిధంగా నష్టపోతున్నారో పార్టీ,నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో నియోజక వర్గ కోకన్వినర్ జనగామ వేణుగోపాల్రావు,కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్,మ్యాదరబోయిన వేణుయాదవ్, కోమటి స్వర్ణలత,నాయకులు తోట స్వరూప,గుత్తికొండ విద్యాసాగర్, కందుకూరి సతీష్,సమ్మయ్య,రాంప్రాద్,శరధ్,దివ్య,మహేశ్వర్,సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

రామాయంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ఃి

మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ చెప్పారు. బుధవారం నాడు రామాయంపేట ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జరగుతున్న ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా వచ్చే నెల రెండు వరకు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ విభా గంలో 1206 మంది విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరిం చారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు తావు లేకుండా పరీక్షలు కొనసా గించడం జరుగుతుందని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ను నియమించడం జరిగిందన్నా రు. ఆయన వెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి ఉన్నారు.

కాటేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ అటవీ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచన

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నర్సాపూర్ అర్బ న్ పార్క్లో నిర్మిస్తున్న నిర్మాణాలను మార్చి నాటికి పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అటవీ శాఖ అధిరులకు కాంట్రాక్టర్ లకు సూచించారు. బుధవారం నర్సాపూర్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి త్వరిత గతిన ఈ పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా 252 హెక్టార్లలో ఏర్పాటు చేసిన నర్సాపూర్ అర్బన్ పార్క్ను జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తో కలిసి అర్బన్ పార్క్ను పరిశీలించి వాచ్ టవర్ ఎక్కి అడివి అం దాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ హైద్రాబాద్కు సమీపంలో నున్న ఈ పార్క్కు పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించే విధం గా హాలాదవాతావరణాన్ని కల్పిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తే పర్యాటక కేంద్రంగా వికరాజిల్లుతుందని అన్నారు. కాగా ఈ పార్క్లో కోటిన్నర రూపాయిల వ్యయంతో నిర్మిస్తు ముగింపు దశలో ఉన్న 7 కాటేజీలు, డైనింగ్ హాల్స్, కిచెన్ షెడ్, రిసిప్షన్ కౌంటర్ వంటి పనులను ఆయన పరిశీలిం చారు. ఎక్కువ సంఖ్యలో కూలీలను పెట్టి నాణ్యత లోపిం చకుండా వెంటనే ఈ పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. కాటేజీల సమీపం నుండి బోటులో షికారు చేసేలా బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నా రు. అదేవిధంగా చక్కటి పచ్చిక బయిళ్ళు, ఫౌంటెన్, యోగా, మెడిటేషన్ స్విమ్మింగ్ వంటి ఏర్పాట్లకు ప్రతి పాద నలు పంపాలని డిఎఫ్ఓ కు సూచించారు. అంతేగాక సైక్లింగ్ ట్రాక్ ను పరిశీలించి ట్రెక్కింగ్ సైకిళ్ళు కొనుగోలు చేయాలని పార్క్లో అక్కడక్కడ గ్యాప్ ఉన్న చోట మొక్క లు నాటి పెంచాలని అన్నారు. ఒక వేళ మొక్కలు చనిపోతే మళ్ళి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచిం చారు. వచ్చే వర్షాకాలంలో 9వ విడత హరితహారంలో నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉంచాలని ఆయన సూచిం చారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

నర్సాపూర్ పట్టణంలో 90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని భవనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం పరిశీలించారు. ఈ గ్రంథాలయాల భవన నిర్మా ణ పనుల్లో ప్లోరింగ్ కలరింగ్, ఎలక్ట్రిసిటి వంటి పనులను మార్చి నెలాఖరు వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన 10 లక్షల నిధులు గ్రంథాలయ సెస్ నుండి అందించవల్సిందిగా మున్సిపల్ కమీషనర్కు సూచించారు. అదేవిదంగా నర్సాపూర్లో 4 కోట్లతో నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పను లను ఆయన పరిశీలించారు.మెటిరియల్ను సిద్దంగా ఉం చుకొని పనులను జాప్యం చేస్తున్నారని పేర్కొంటు ఎక్కు వ సంఖ్యలో కూలీలను పెట్టి పనులను వేగవంతంగా చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు.

పార్క్లో నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా తదితరులు

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు భేష్

నర్సాపూర్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తమ సంతృప్తిని వ్యక్తం చేశారు,. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మదన్రెడ్డితో కలిసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు.ఈ ఆసుప త్రిలో ప్రతి రోజు 500 మందికి పైగా అవుట్ పేషెంట్లను పరీక్షిస్తుండటం, ప్రసూతి వార్డులో ఉన్న 20 బెడ్ లు ఎప్పుడు పుల్గా ఉండటం, నెలకు 120 పైగా కాన్పులు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తు సాదారణ కాన్పులకు ప్రాధాన్యత నివ్వాలని బిడ్డ పుట్టిన వెంటనే కెసి ఆర్ కిట్టును అందించాలని వైద్యాధికారులకు సూచించా రు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగిని ఆరోగ్యంగా ఇంటికి పంపుటలో వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. స్కా నింగ్, అంబులెన్స్ వంటి సమస్యలను అదిగమించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీర్జాబేగ్, జిల్లా ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ లకు సూ చించారు.అనంతరం మెదక్ రోడ్డులో నర్సాపూర్ శివారులో తాత్కాలికంగా చెత్తను డంప్ చేస్తున్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలిం చారు. అట్టి చెత్తను బయో మైనింగ్ చేసి తొలగించాలని అన్నారు. ఇప్పటి నుండి వెల్ఫార్తి రోడ్డులో డంపింగ్ యార్డుకు కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ఈ చెత్తను అక్కడే వేయాలని మున్సి పిల్ కమిషనర్ వెంకట్ గోపాల్కు సూచిం చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నసీమొద్దీన్, జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసా ద్, పారెస్ట్ రేంజి ఆఫీసర్ అంబర్సింగ్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు ఆశోక్గౌడ్, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్దనూర్లో పంటను పరిశీలించిన అధికారులు

కంది, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ఎర్దనూంలో బుధవారం వ్యవసాయ అధికారులు రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న వరి పంటకు నాచు సోకినట్టు గుర్తించి, నివారణకు కాపర్ సల్ఫేట్ను వాడాలని అధికారులు రైతులకు తగు సూచనలు సలహాలు అం దచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, రైతు లు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆరా

ఖైరతాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై దృష్టి సారించనట్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి విజయారెడ్డిలు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజల ప్రధాన సమస్యలైన మంచి నీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు, తదితర వంటి వాటిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న టువంటి పలు సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ఖైరతాబాద్‌లోని పలు బస్తీలకు చెందిన పెద్ద లు, పలు సేవాసంస్థల వారు, సంఘాల వారు కొందరు కొన్ని సమస్యలపై వారిరువురి దృష్టికి తీసుకువచ్చినట్లు వారి అనుచర వర్గాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సమస్యలు పరిష్క రించేందుకు పలు సంస్థల అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది.

ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో లైట్లు వెలిగాయి

బేగంపేట ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలె గడచిన కొద్ది రోజులుగా వీధి లైట్లు వెలగక పోతుండటంపై ఈ నెల 19న హైదరాబాద్ జిల్లా ప్రభాతవార్త సంచిక లో, వీధిలైట్లు వెలగడం లేదు. అనే కథనం ప్రచురి తమైంది. ఈ కథనంపైన స్పందించిన అధికారులు వెంటనే వీధిలైట్లను బాగుచేయడంతో వీధిలైట్లు వెలిగాయి. ప్రభాతవార్త కథనంతో తమ బస్తీలో వీధిలైట్లు రావడం పట్ల బేగంపేట డివిజన్ టీడీపీ అధ్యక్షుడు వాహెద్ హర్షం వ్యక్తం చేసారు.

శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



10 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని మేదర్‌బస్తీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు బుధవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక మేదర్‌బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే బస్తీలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి స్థానిక నాయకులతోపాటు అధికారులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులు షేక్ రజాక్ మృతి పట్ల సంతాపం

చార్మినార్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :పాతబస్తీ చార్మినార్ నియోజకవర్గం పరిధిలోని కాలీకబర్ ప్రాంతానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు షేక్ రజాక్ (42) మృతి పట్ల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్,మమ్మద్ ఇస్మైయిల్ ఖాన్‌తో పాటు పలువురు నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ నాయకులు షేక్ రజాక్ మంగళవారం గుండె పోటుతో మరణించారు.కాగా షేక్ రజాక్ మరణం పార్టికి తీరని లోటు అని వారు తెలిపారు.చని పోయిన షేక్ రజాక్‌కు భార్య,కుమారుడు కలరు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారనంగా ఈ నెల 23వ తేదీ గురవారం ఉదయం 11 నుంచి 1 గంట వరకు జిఎం చావనీ,ఇంద్రానగర్,2 నుంచి 4 గంటలు వరకు నీలం సెంటర్,అన్వర్ మిర్చి ఫీడర్ల పరిధులలో,1 నుంచి 4 గంటలు వరకు హుస్సేనీఆలం,పెట్లాబుర్జు ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు సిబిడి అధికారులు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ నాయకుడిపైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : పిసిసి సభ్యులు సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాల మీద దాడులు చేయటం కుట్రపూరిత రాజకీయాలు చేయటం బిఆర్ఎస్‌కే చెల్లిందని పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ధ్వజమెత్తారు. సోమవారం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ గూండాల పాశవిక దాడిలో తీవ్రంగా గాయపడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త తోట పవన్‌పైన జరిగిన దాడిని సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికృత రాక్షస మనస్థత్వంతో దాడి చేశారని దీనికి మూల్యం చెల్లించుకోకతప్పదని అన్నారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్న బిఆర్ఎస్ రౌడీలకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కాంగ్రెస్‌కు వచ్చే ఆదరణను జీర్ణించుకోలేక ఈ దాడులకు పాల్పడుతున్న బిఆర్ఎస్‌కు తగిన శాస్తిజరిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఓటమి భయంతో కొందరు నాయకుల కక్షపూరిత చర్యలు చేస్తున్నారని, ఇప్పటికైనా క్షమాపణ చెప్పాలని ఒక వ్యక్తిని కొట్టే హక్కు వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. విమర్శలకు ప్రతి విమర్శించాలి కానీ హత్యాయత్నం చేయడం సమస్మతకాదని, దీనికి ప్రతి దాడికి దిగడానికి కాంగ్రెస్‌కు ఒక్క నిమిషం పట్టదని హెచ్చరించారు.

ట్రాఫిక్ సిగ్నల్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తాం

బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకర్ రాజు

బేగంపేట టీటీఐ లో విద్యార్థులకు నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ శంకర్‌రాజు

బేగంపేట ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : నగరంలో రోజు రోజుకు రోడ్లపైకి వచ్చే వాహనాల సంఖ్య పెరుగుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకర్ రాజు అన్నారు. బుధవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రాఫిక్ శిక్షణా సంస్థ, హీరో ట్రాఫిక్ శిక్షణ ప్రొక్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రొక్ స్కూలులో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాన్ని నిర వ్హించారు.గీతాంజలి ఒలింపియాడ్ పాఠశాల కు చెందిన 96 మంది విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ట్రాఫిక్, సిగ్నల్స్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నామని, అది వారికి భవిష్యత్‌లో ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హీరో ట్రాఫిక్ శిక్షణ ప్రొక్ సిబ్బంది బి.శ్రావణ్ కుమార్, ఎం.భార్గవి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

'కొజ్జా' అనే పదాన్ని తక్షణమే నిషేదించాలి

శంకర్‌నాయక్, షర్మిలా తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అనోవసరంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపకురాలు వై.షర్మిలా 'కొజ్జా' అనే పదాన్ని ఉపయోగించి అవమానించడాన్ని ట్రాన్స్ మార్చ్ సమిష్టిగా ఖండించింది. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రాన్స్ మార్చ్ కలెక్టివ్‌కు సంబంధించిన పలు సంఘాల నాయకురాళ్ళు మోనాలిసా, జాస్మిన్, విష్ణుతేజ, రచన, నందిత, నీతు, అవంతిక, సమైన , అంజలి తదితరులు మాట్లాడుతూ మరొకసారి ఎవరైన కొజ్జా అనే పదాన్ని ఉపయోగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కొజ్జా పదాన్ని ఉపయోగించి, తమను అవమానపరిచిన శంకర్‌నాయక్, షర్మిలా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పదాన్ని తక్షణమే నిషేదించాలని. ఇందుకోసం చట్టం చేయాలని, అసెంబ్లీలో చర్చించాలని వారు డిమాండ్ చేశారు.

చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి తలసాని

మారేడ్‌పల్లిలో చిత్ర కథానాయక సబితను సన్మానిస్తున్న మంత్రి తలసాని తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం ప్రముఖ సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వాహణలో మారేడ్‌పల్లిలోని మంత్రి తలసాని క్యాంప్ కార్యాలయంలో సినీ దర్శకుడు విశ్వనాథ్ 93వ జయంతిని పురస్కరించుకొని సప్తపది చిత్ర కథానాయక సబితను మంత్రి తలసాని శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ సినీ దర్శకుడు విశ్వనాథ్ తెలుగు చలన చిత్ర దశ దిశలను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడన్నారు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారన్నారు. అలాగే ఒక్క చిత్రంలో నటించిన సప్తపది సబితకు ఆయనతో పనిచేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనీల్‌కుర్మాచలనం, ఆకృతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలికిన మేయర్ మహేందర్‌గౌడ్

తెలంగాణ పోలీసు అకాడమి చౌరస్తాలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : రాష్ట్ర మున్సిల్ అండ్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని చందన్‌వెల్లిలో అత్యాధునిక సాంకేతిక టెక్స్‌టైల్స్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు వెళ్తున్న మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ పోలీసు అకాడమి చౌరస్తాలో భారీ స్వాగతం పలికారు. మంత్రికి మొక్కను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల లో పూరినత అవగాహన పెంచుకొని సీఏం కేసీఆర్‌కు తగ్గ తనయుడుగా కేటీఆర్ ఎదుగడం గర్వంగా ఉందన్నారు. మున్సిపల్, కార్పొరేషన్‌లలోని సమస్యలు కేటీఆర్ దృష్టికి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై వేగంగా స్పందించే మంత్రి లభించడం మన అదృష్టమన్నారు. మంత్రి కేటీఆర్‌ను స్వాగతించిన వారిలో ఎంపి రంజిత్‌రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, కాంటెస్టెడ్ ఎంపి పి.కార్తిక్‌రెడ్డి తదితరులున్నారు.

వస్త్రాల మార్కెట్‌లో చలివేంద్రం ఏర్పాటు

చార్మినార్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ఎండలు రోజు,రోజుకు పెరుగుతుండటంతో పాతబస్తీలోని వస్త్రాల మార్కెట్లలో బట్టలు ఖరీదు చేయటానికి వచ్చే వినియోగదారుల కోసం అశోక్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో రికాబ్‌గంజ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భం గా ఫంకజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతా సంవత్సరం వేసవి కాలంలో రికాబ్‌గంజ్‌లో చలి వేంద్రం కేంద్రాన్ని ఏరా ్పటు చేస్తున్నామని తెలిపారు.వ్యాపారులు సురేంద్ర అగర్వాల్,ప్రియాం క అగర్వాల్, శ్రీనివాస్,సునీల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంది

విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పె పాఠాలమీదే ఆధారపడి ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మ వాలక్ష్మీరామన్ గౌడ్ చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటే వారి భవిష్యత్తు బంగారంలా ఉంటుందన్నారు. విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడుతున్నందున బుధవారం హైదర్‌గూడలోని సెంట్ పీటర్స్ స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు, డిప్యూటి డిఈఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బందితో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పరీక్షలు దగ్గరపడుతున్నాయనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయరాదని సూచించారు. మంచి మాటాలతో హృదయాలను హత్తుకునే విధంగా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి పరీక్షల్లో విజయం సాదించేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పిల్లలు అందరికి ఉంటారని వారి బంగారు భవిష్యత్తుకు అంతరాయం కలిగించవద్దని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జి.రామన్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో గుండాయిజం ఓడిందని ప్రజాస్వామ్యమే గెలిచింది

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: నిరంకుశం ఓడిందని, ప్రజాస్వామ్యం గెలిచిందని, గుండాయిజం ఓడిపోయి ఢిల్లీ ప్రజలు గెలిచారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ డాక్టర్ దిడ్డి సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ ఢిల్లీ మేయర్‌గా ఎన్నిక కావడంపై హైదరాబాద్ లిబర్టీ సర్కిల్ ఆఫ్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 150 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి రేఖాగుప్తాను 34 ఓట్ల తేడాతో ఓడించారు. బిజెపి తన కుట్రలతో ఢిల్లీ ఆప్ కార్పోరేటర్లకు కోట్ల రూపాయలు ఎరచూపి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. గత డిసెంబరు మాసంలో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ స్పష్టమైన విజేతగా నిలిచిందని దుర్బుద్ధితో బిజెపి మేయర్ ఎన్నికను అడ్డుకుందని ఆనేక జాప్యాల తరువాత మేయర్ ఎన్నికలు జరిగాయని సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని వీలైనంత త్వరగా మేయర్ ఎన్నిక జరపాలని ఆదేశాలు జారీ చేయడంతో బిజెపి దిగివచ్చిందన్నారు. ఢిల్లీ ప్రజలకు, మేయర్‌కు, డిప్యూటి మేయర్‌కు ఈ సందర్భంగా సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడలను ప్రోత్సహించాలి

కార్పొరేటర్లు రవిచారి, శంకర్‌యాదవ్

సర్టిఫికెట్లు అందచేస్తున్న కార్పొరేటర్లు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మానసిక వత్తిడి తగ్గించేందుకు విద్యార్థులను, యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, బేగంబజారు కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శంకర్ యాదవ్‌లు అన్నారు. బుధవారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో రెండవరోజు కొనసాగుతున్న ఖేలో సికింద్రాబాద్, జీతో సికింద్రాబాద్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. రెండవరోజు పోటీలో ఓడిపోయిన ఏడు టీంలకు వారు సర్టిఫికెట్లు అందచేశారు. అనంతరం సికింద్రాబాద్ జిల్లా స్పోర్ట్స్ ఇన్‌చార్జి మద్దూరి శివాజీ మాట్లాడుతూ రెండవరోజు క్రికెట్ పోటీలలో కూడా మొత్తం 14 టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ నుండి ఐదు టీంలు, గాంధీనగర్ డివిజన్ నుండి నాలుగు టీంలు, అడిక్‌మెట్ నుండి, వ్యాయామకళాశాల నుండి ఐదు టీంలు ఈ పోటీలో పాల్గొన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీఎం నగర మాజీ అధ్యక్షులు, గగన్‌మహల్ మైదానం ఇన్‌చార్జి ఏ.వినయ్ కుమార్, వెంకటేష్, బీజేపీఎం నాయకులు భరత్‌గౌడ్, గడ్డం నవీన్‌కుమార్, అనిల్, అరుణ్, కిరణ్ యాదవ్, సాయియాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీరు, డ్రైనేజి సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ముషీరాబాద్ డివిజన్‌లో ఉన్న మంచినీరు, డ్రైనేజి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని ముసీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. బుధవారం జలమండలి అధికారులతో కలసి ముషీరాబాద్ డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయన పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ లోని పలు ప్రాంతాలలో మంచినీరు, డ్రైనేజి పైప్‌లైన్‌లు పాడయిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటిని త్వరలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహా, జలమండలి అధికారులు డీజీఎం మోహన్‌రాజ్, మేనేజర్ నవీన్, స్థానిక నాయకులు వై.శ్రీనివాస్, రెబ్బ రామారావు, శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, గోరఖ్నాద్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎయిర్‌టెల్ రాజు, నర్సింగ్‌రావు, రహీం, మహ్మద్ అలీ, ప్రవీణ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ: ఇటీవల కరోనాతో మృతి చెందిన కుటుంబాలకు ఎస్ఆర్‌డి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లో చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిధిగా హాజరై చెక్కులను బాధిత కుటుంబాలకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సేవ చేసే కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ఆర్‌డి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహా, డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కుస్తీ పోటీలు

ముగింపు పోటీల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్

చత్రపతి శివాజీ కేసరి టైటిల్‌ను అందజేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ డివిజన్ తాళ్లగద్ద రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో జరిగిన కుస్తీ పోటీలు ముగిసాయి. దేవర కరుణాకర్ మెమోరియల్, హిందూవాహిని ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన కుస్తీ పోటీల్లో మల్లయోదులు హోరాహోరిగా తలపడ్డారు. బుధవారం జరిగిన ముగింపు పోటీల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పాల్గొని విజేతలకు చత్రపతి శివాజీ మెమోంటోలతో పాటు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యాయామం తప్పని సరిగా చేయాలన్నారు. కుస్తీ నేర్చుకోవడం అంత సులువుకాదన్నారు. నిరంతర శ్రమ, పట్టుదల ఉంటేనే కుస్తీ పోటీల్లో గెలుపొందడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం పురా ణాపూల్‌కు చెందిన సాహిల్‌సింగ్‌కు చత్రపతి శివాజీ కేసరి టైటిల్, కార్వాన్ రహీంపురకు చెందిన దినేష్‌సింగ్‌లకు బాలకేసరి టైటిల్‌ను అందజేశారు. కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్లయోధులకు కాసాని జ్ఞానేశ్వర్ తాను సొంతంగా రూ.10వేల నగదును అందజేశారు. ఈ మూడు రోజుల పాటు జరిగిన ఈ కుస్తీ పోటీల్లో 400 మంది మల్లయోదులు పాల్గొన్నట్లు హిందూవాహిని గోల్కొండ బాగ్ అధ్యక్షులు గోవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బండారి విద్యాసంస్థల అధినేత బండారి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ఉమారాణి, దేవర శ్రీనివాస్, టిడిపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ నాయకులు బుగిడి అనూప్ కుమార్, సురేందర్‌సింగ్, నామ యాదగిరి నేత, కూరాకుల కృష్ణ, దేవర వంశీ, శ్రీకాంత్‌సాగర్, వెంకటేష్ సాగర్,ప్రభుపూజారి మల్లయోదులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలు కట్టడి చేసేందుకు సిసి కెమెరాలు తప్పనిసరి : ప్రభుత్వవిప్ గాంధీ

ప్రభుత్వవిప్ గాంధీని కలిసి వినతిపత్రం అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ 34, 35 బ్లాక్స్, కమల ప్రసన్న నగర్, వెంకటేశ్వరనగర్, వీకర్ సెక్షన్ కాలనీ, మాధవరం నగర్ బి, సి బ్లాక్ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ప్రభుత్వవిప్ గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీల నిఘా రక్షణకోసం, మహిళల భద్రత, దొంగతనాల నివారణ కోసం, గొలుసు దొంగతనాలు అరికట్టుట కోసం, పోకిరీల బెడద వంటి సమస్యల పరిష్కారం కోసం కాలనీలలో ప్రశాంత వాతావరణం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వవిప్ గాంధీ మాట్లాడుతూ కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తప్పకుండా కృషి చేస్తానని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామి ఇచ్చారు. దొంగతనాలు అరికట్టడానికి, పోకిరీల బెడద నుండి కాపాడుతామని, మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

8 లక్షల మంది విద్యార్థుల హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలి

రాష్ట్ర మంత్రి కమలాకర్‌తో ఆర్.కృష్ణయ్య చర్చలు

మంత్రి గంగులకు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య, కోలా జనార్థన్, గుజ్జ కృష్ణ, జిల్లపల్లి అంజీ తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి కళాశాల హాస్టల్, పాఠశాల హాస్టల్ విద్యార్థుల, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను తక్షణమే పెంచాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సంఘం ప్రతినిధి బృందం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా మంత్రితో రాజ్యసభ సభ్యుడు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు లాల్‌కృష్ణ, మల్లేష్‌యాదవ్, జిల్లపలి అంజీ తదితరులు చర్చలు జరిపారు. మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌ల పెంపుదల కోసం సిఎం కెసిఆర్ ఈ మేరకు పలువురు మంత్రులతో కూడిన ఒక ఉప సంఘాన్ని వేయడం జరిగిందని, ఈ కమిటీ తక్షణమే సమావేశమై మెస్ ఛార్జీలు పెంచుతూ తాము చేసిన పలు సిఫార్సులను అమోదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కళాశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరల ప్రకారం 1500 నుంచి నెలకు 3వేలకు పెంచాలని, పాఠశాల హాస్టళ్ళకు-గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు చార్జీలు9 8నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1100 నుంచి 2,500లకు పెంచాలని 3 నుంచి 7వ తరగతి వారి వరకు 950 నుంచి 2 వేలకు పెంచాలని, డే స్కాలర్‌షిప్‌లను ఇంటర్, డిగ్రీ కోర్సులకు 5500 స్కాలర్‌షిప్‌లు,

జాతర ఉత్సవాలకు హాజరైన వ్యక్తి అదృశ్యం

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతర ఉత్సవాలకు హాజరైన యువకుడు అదృశ్యమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని నర్సాపూర్ గిరిజన తండాకు చెందిన ధర్మ (29) తన కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల్లో జరిగిన జాతర ఉత్సవాలకు మాజరయినాడు. జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న కుటుంబ సభ్యులకు ధర్మ కానరాకపోవడంతో ఇంటికి వెళ్లి ఉండవచ్చని ఊహించుకుని తమ స్వగ్రామానికి చేరుకుని ధర్మ కోసం వాకాబు చేయడం ఇంటికి రానట్టు తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు, సన్నిహితులు, స్నేహితుల వద్ద వాకాబు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కుటుంబ సభ్యులు తిరిగి ఏడుపాయలకు చేరుకుని ధర్మ కోసం గాలించినా ఫలితం లేకుండా పోవడంతో పాపన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ధర్మ ఆచూకి కానవస్తే 9440627014కు సమాచారం అందించాలని వివరించారు.

చిన్నారిని ఆశీర్వదించిన రాకేశ్ శెట్కార్

మనూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నూతనంగా వస్త్రాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకేశ్ శెట్కార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన నగేష్ గౌడ్ కుమార్తె నూతన వస్త్రాధారణ కార్యక్రమం బుధవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రాకేశ్ శెట్కార్ బాలికను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్, నాయకులు మహాలింగ్ పాటిల్, సంతోష్ పాటిల్, కిసాన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి

సదాశివపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో గల క్రికెట్ ఆటగాళ్ళకి పిఎంఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్, ముదిరాజ్ జిల్లా సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలని, క్రీడలతో శరీరం దారుడ్యాంగా ఉంటుందన్నారు.

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
జిల్లాలో సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) నివేదికలలో పెండింగ్‌లో ఉన్న ఆడిట్ పేరాలలో ఎలాంటి పొరపాట్లు జరగన్లయితే అట్టి పేరాలను వెంటనే క్లియర్ చేయాలని పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని తన కార్యాలం నుండి డైరెక్టర్ హనుమంత రావుతో కలిసి జిల్లా కలెక్టర్లు డిఆర్‌డిఓ అధికారులతో నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ...జిల్లాల వారిగా అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్ ఉన్న సోషల్ ఆడిట్ పేరాలను వెంటనే క్లియర్ చేయాలని,ఇందులో ఏమైనా తప్పులు,అవకతవకలు జరిగినట్లయితే సంబంధిత సిబ్బందిపై తీవ్ర చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ..ఇట్టి విషయంలో కచ్చి తంగా నిర్లయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ కృష్ణన్,అడిషనల్ పీడిలు,నర్సిలు,సెవెన్ నీల్,పాల్గొన్నారు.

24న వాహనాల బహిరంగ వేలం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
వదిలి వేయబడిన,క్లెయిమ్ చేయలేని వాహనాల వేలం ఈ నెల 24వ తేదిన ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలంలోని గ్రౌండ్‌లో వేలం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...ఎవరైన ఆసక్తి ఉన్న వాళ్లు పాల్గొనవచ్చు అని వాహనాలపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు.వివిధ పోలీస్ స్టేషన్‌లలో వదిలి వేయబడిన క్లెయిమ్ చేయని 29 వివిధ రకాల వాహనాలను జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రౌండ్‌లో ఉంచడం జరిగిందని వాహనాలపైన ఎలాంటి అభ్యంతరాలు రానందున ఈ వాహనాలను 24వ తేదిన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని ఎస్పీ వెల్లడించారు.ఏదైనా అభ్యంతరం లేదా యాజమాన్యం హోదా ఉన్న జిల్లా ఎస్పీ కార్యాలయానికి దరఖాస్తు చేసుకొవచ్చని బహిరంగ వేలంలో పాల్గొనే వారు ఏదైన గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు.వాహనాల వివరాలు జిల్లా పోలీస్ సోషల మీడియా అకౌంట్స్,ట్వీట్టర్,ఫెస్‌బుక్‌లో పొందపర్చినట్లు పేర్కొన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకి భూమిపూజ

చౌడపూర్ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :
మండల కేంద్రం చౌడపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు బుధవారం నిర్మాణ కమిటీ సభ్యులు భూమి పూజ చేశారు. శివాజీ విగ్రహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని త్వరలోనే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపడతామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణరెడ్డి, పెంటయ్య, కృష్ణయ్య, బందయ్య, శ్రీనివాస్, అశోక్, యాదగిరి, నరేష్, రాజశేఖర్, శరత్, చంద్రకాంత్, వినయ్, నరేష్, రాజు, బ్రహ్మం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన

చౌడపూర్ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒరాకిల్ వారి ఆర్థిక సహకారంతో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సమావేశం ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మ్యాజిక్ బస్సు సీనియన్ యూత్ మెంటర్ జంబుల రాఘవేందర్ మాట్లాడుతూ... పిల్లలకు ఆటలతో పాటు వారి జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలి జీవిత లక్ష్యాలను ఎలా సాధించుకోవాలి,సమాజం పట్ల అవగాహన,విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యత గురించి వివరించాడు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోగు శీను,ఎస్ఎంసి చైర్మన్ చెన్నయ్య,జంబుల అనంతయ్య,బచ్చి రాములు,రమేష్,చెన్నయ్య పాల్గొన్నారు.

ప్రజాగోస బిజెపి భరోసా

చౌడపూర్ ఫిబ్రవరి22,ప్రభాతవార్త :
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బిజెపి శక్తి కేంద్రం బూత్ కమిటీ అధ్యక్షుడు కృష్ణాజీ ఆధ్వర్యంలో ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు పాల్గొని మాట్లాడారు...ప్రజల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోలేదని,స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను నేరవేర్చలేనేది చాలా గ్రామాలకు రోడ్లు లేవని,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ప్రజలకు భరోసా ఇవ్వడానికి బిజెపి మందుకు వచ్చిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్,మిట్ట పరమేశ్వర్ రెడ్డి,బందయ్య,ఆంజనేయులు,అశోక్,కేశవులు,రాజశేఖర్,మహిపాల్,బిజెపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

ఫ్యూలఫైయర్ బూత్ ప్రారంభం

ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కిసరగుట్ట ఆలయంలో భక్తుల కోసం మెగావాటర్ ఫ్యూరిఫైయర్ బూత్‌ను ప్రారంభించింది. ఎల్జీ ఎలక్ట్రానిక్ గత నాలుగు సంవత్సరాలుగా శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు సేవలంది స్తోంది. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్ ఇండియా రీజినల్ బిజినెస్ హెడ్ శశికిరణ్ రావు మాట్లాడుతూ ఎల్జీ ఎలక్ట్రానిక్స్ తాము సమాజానికి తిరిగి ఇవ్వాలనే నమ్మకంతో ఈచొరవను ప్రకటించడం గర్వంగా ఉందన్నారు.

ఎయిర్‌టెల్ టవర్‌ను వెంటనే తొలగించాలి

-వీధి కుక్కల బారి నుండి కాలనీవాసులను కాపాడాలని కౌన్సిలర్ వినతి

టవర్‌ను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి అందిస్తున్న దృశ్యం

సదాశివపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
సదాశివపేట పట్టణంలోని బస్టాండ్‌లో నిర్మించిన ఎయిర్‌టెల్ టవర్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం 5వ వార్డు కౌన్సిలర్ రజియా బేగం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఏడు ఆస్పత్రులకు టవర్ నుండి వచ్చే రేడియేషన్ వలన ఆస్పత్రులకు వచ్చే రోగులకు తీవ్ర ఇబ్బంది అవుతుందన్నారు. పట్టణంలోని బస్టాండ్‌కు బుధవారం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే రోగులకు, ప్రజలకు, వార్డు ప్రజలకు చాలా ఇబ్బంది అడుతున్నారన్నారు. కావున దీనిపై తగు చర్యలు తీసుకోని టవర్‌ను వెంటనే తొలగించి వార్డు ప్రజలను, రోగులకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇదిలా ఉండగా పట్టణంలోని 5వ వార్డులో వీధి కుక్కలు కాలనీ వాసులపై, చిన్నపిల్లలపై దాడి చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ వార్డు కౌన్సిలర్ కమీషనర్‌కు విన్నపించిన అనంతరం మాట్లాడుతూ కాలనీవాసులు తమ యొక్క నిత్యవసర పనులను చేసుకోనుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధి కుక్కల వీరవీహారం వల్ల తల్లిదండ్రులు తమ చిన్న పిల్లలను ట్యూషన్ పంపడానికి బయపడుతున్నారన్నారు. కాలనీవాసుల యోగక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు కోరారు.

దుబ్బాకపై మంత్రి సవతి తల్లి ప్రేమ

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటా : ఎమ్మెల్యే రఘునంధన్ రావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు

దుబ్బాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన నుంచి అనుక్షణం పేద ప్రజల మార్పు కోసం నా తపనన్నారు. గత 8 సంవత్సరాలుగా దుబ్బాకలో ఏ పని జరగలేదని నేను ఎమ్మెల్యేగా గెలిచాకనే దుబ్బాకలో 100 పడకల ఆసుపత్రి, కొత్త బస్టాండ్, రెండు పడకల ఇండ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. పట్టణంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌కు నిధులు మంజూరి చేసి ఏండ్లు గడిచిన నేటికి టెండర్ పూర్తి కాలేదని ఆరోపించారు. నన్ను ఎన్ని తిట్టిన నాకు అభ్యంతరం లేదు నేను దుబ్బాక ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచి వస్తానన్నారు. దుబ్బాక అభివృద్ధి పనుల కోసం నిధులు అడుగుతే ఎమ్మెల్యే ఏం చేయలేదని పదేపదే విమర్శించడం బాధాకరమన్నారు. ప్రొసీడింగ్ లేకుండా కొబ్బరికాయ కొట్టిన మీరే మార్కెట్‌ను ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు. హబ్సీపూర్ అంబేద్కర్ విగ్రహం నుండి దుబ్బాక అంబేద్కర్ విగ్రహం వరకు నాలుగు లైన్ల రోడ్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మూడు సార్లు దరఖాస్తు ఇచ్చిన కూడ బిఆర్ఎస్ మంత్రులు పట్టించుకోవాడం లేదు. ఉప ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు కారు గుర్తు వద్దన్నందుకు కక్ష గట్టడం సరికాదన్నారు. దుబ్బాకపై మంత్రి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాకకు రింగ్ రోడ్డుకు కొబ్బరికాయ కొట్ట డానికి నన్ను రాకుమన్న రాను కానీసం మీరైన వచ్చి కొబ్బరికాయ కొట్టి రింగ్ రోడ్డు పనులను ప్రారంభించాలన్నారు. ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేను బద్నాం చేయడమే లక్ష్యంగా కొంతమంది పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ మెడలు వంచైన దుబ్బాకకు రావల్సిన నిధులు తీసుకువచ్చి దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోల్లరం కనకయ్య, బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, మచ్చ శ్రీనివాస్, షాదుల్ల, రామేష్ రెడ్డి, యాదగిరి, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రంగా జహీరాబాద్

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణం వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన శ్రీ స్వర్ణం జ్యువెలరీ దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాడి వీరేశం బ్రదర్స్, సంజు కుమార్‌ల ఆధ్వర్యంలో బంగారు దుకాణాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జహీరాబాద్ పట్టణంలోని ఆయా రంగాలకు చెందిన వ్యాపారాలు (బట్టలు, హోటళ్లు, బంగారు దుకాణాలు లాంటివి) నిర్వహించేందుకు వ్యాపా రులు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. తమ ఇండ్లలో జరిగే శుభకార్యాలకు హైద్రాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన పని లేకుండా జహీరాబాద్ పట్టణంలోనే అన్ని రకాల సదుపాయలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతోందన్నారు. వస్త్ర వ్యాపారంలో 70 ఏండ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న అల్లాడి వీరేశం బ్రదర్స్ బంగారు ఆభరణాల రంగంలోకి రావ డం శుభపరిణామమ న్నారు. హరికృష్ణ జేమ్స్ ఆండ్ డైమండ్స్ ఫౌండర్ ఆండ్ ఎండి గణేష్‌శ్యామ్ డొలకియా మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో కృష్ణ జ్యువలరీ అసోసి యేషన్‌తో శ్రీ స్వర్ణ జ్యు వలరీ దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో భారత దేశంలో కృష్ణ జ్యువలరీ 3000 వరకు బ్రాంచీలు ఏర్పాటు చేసి 15వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించందన్నారు. నాణ్యమైన,నమ్మకమైన వ్యాపారం చేస్తే ప్రజలు ఆదరించడం ఖాయ మన్నారు. కరోనా సమయంలో తమ సంస్థలో పని చేసిన 1200 మందికి కార్లు, ఇండ్ల స్థలాలు పంపిణి చేశామన్నారు. తాము సంపాదించిన దాంతో సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని, నిత్య అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీవైరాగ్య శిఖామణి అవదూతదగిరి మహారాజ్ (అప్పగారు), డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ యువ నాయకులు ఎండి తస్వీర్, శ్రీ స్వర్ణం జ్యువలరీ యజమానులు అల్లాడి వీరేశం, గోలేవార్ సంజీవ్ కుమార్, అల్లాడి సాయిరాం, అల్లాడి వంశీకృష్ణ, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

శ్రీస్వర్ణం జ్యువెలరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

నూతన కమిటికి నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షులుగా సిద్ధన్న

సదాశివపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎల్లారం గ్రామానికి చెందిన చాట్ల సిద్ధన్న నియమితులైయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక ఎ త్రాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అందజేశారు. అదే విధంగా పూర్తి మండల కమిటీని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గడీల రాంరెడ్డి అధ్వర్యంలో ఎన్నుకున్నారు. బిసి సెల్ అధ్యక్షులుగా దుర్గం బోయిన కృష్ణ(వెంకటాపూర్), ఎస్సీ సెల్ అధ్యక్షులుగా యాదయ్య(చందాపూర్), ఎస్టీ సెల్ అధ్యక్షులుగా శ్రీనివాస్(తంగడపల్లి), మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా మమత(మద్దికుంట), కిసాన్ సెల్ అధ్యక్షులుగా దశరథ్(కోనాపూర్), సోషల్ మీడియా కో అర్డినేటర్‌గా మోహన్(నాగ్వాన్‌పల్లి), యూత్ కాంగ్రెస్ అధ్యక్ష లుగా చారి(ఆత్మకూర్), మైనార్టీ సెల్ అధ్యక్షులుగా శాబొద్దిన్(మెలిగిరిపెట్), టిజెఆర్ యువసేన మండల అధ్యక్షులుగా చింటుగౌడ్(నందికంది)లు నియమితు లైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటి సభ్యులు పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడీల రాంరెడ్డి, సత్యనారాయణ, చోటు, చిరు. భాస్కర్, రవి, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, మమత, సర్పంచులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

సిటీ చాంఫియన్స్‌ను ప్రారంభించిన జోష్ టాక్స్

ప్రాంతీయ కంటెంట్ మరియు అప్‌స్కిల్లింగ్ వేదిక జోష్ టాక్స్ ఇప్పుడ చాంఫియన్స్‌ను ప్రారంభించింది. ప్రభావం చూపడంపై దృష్టి సారించిన పెట్టుబడుల సంస్థ ఒమిడ్యార్‌నెట్‌వర్క్ ఇండియా మద్దతు కలిగిన కార్య క్రమమిది. బహుళ మధ్యమాల ద్వారా చేసే ప్రచారంతో ఈ కార్య క్రమం ద్వారా అర్బన్ ఛెంజ్‌మేకర్స్ మరియు భారతీయ నగరాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోన్న గ్రాస్ రూట్ సంస్థను కొనుగొనడం, గుర్తించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నారు. మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నారు.

పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టీగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్‌డాక్టర్ ఎ.శరత్ సూచించారు.బుదవారం కలెక్టర్ ఆడిటోరియంలో పదవ తరగతి విద్యా భోధన ప్రత్యేక తరగతుల నిర్వాహన,విద్యార్థులకు స్నాక్స్ అందించడం,క్యాటరింగ్ నాణ్యత గల ఆహారం అందించడం, పర్యవేక్షణ తదితర అంశాలపై ఎంపిఓలు ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు సరుకుల రవాణ కాంట్రాంక్టర్లు తదితరులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో పదవ తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సమీష్టిగా కృషి చేయాలని కోరారు.ఎస్ఎస్‌సి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,డిఇఓ రాజేష్ సంక్షేమ అధికారలు, ఎంఇఓలు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, తుది ఓటరు జాబితా, బ్యాలెట్ పేపర్ల వెరిఫికేషన్ నివేదికలు సకాలంలో పంపించడంపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయుల వివరాలు ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల వివరాలను ఇంకా ఇవ్వవలసిన జిల్లాలలో తక్షణమే అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్త న నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లయితే సంబంధిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాలెట్ పత్రాలకు సంబంధించి వెరిఫికేషన్ రిపోర్ట్ పంపించాలని, బ్యాలెట్ బాక్సులను నేరుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విషయమై తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్ని కల అధికారి హరీష్ మాట్లాడుతూ... ఓటర్లుగా నమోదైన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల వివరాలను తక్షణమే అప్‌లోడ్ చేస్తామని అదేవిధంగా ఎపిక్ అనుసంధానం, ఇతర ఆదేశాలను పాటించడం జరుగుతుందని తెలిపారు.

నిఘా నేత్రాలు సీసీ కెమెరాలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

మర్పల్లి పిబ్రవరి 22 ప్రభాతవార్త :
మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి కొత్లాపూర్ గ్రామాల్లో బుధవారం వికారా బాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి కమ్యూనిటీ సీసీ కెమెరాలు ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు తగ్గడమే కాకుండా నేరాలను గుర్తించేందుకు దోహదపడుతాయని ఆయన అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామంలోకి ఎవరు వస్తున్నారు ఎవరు పోతున్నారో అని తెలు కునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. నేరాలు జరిగితే త్వరగా పట్టుకునేం దుకు అవకాశాలు ఉంటయన్నారు .గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. యువత నేరచరిత్రకు దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరిత్య చర్యలు తప్పవన్నారు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత చంద్రయ్య లాంటి వారు ముందుకు రావాలని చదువుకున్న యువత గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవాలని గ్రా మాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. దాత చంద్రయ్యను ఎస్పీ శాలువతో సన్మానించారు కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్షిరాచయ్యలు ఎస్పీ కోటిరెడ్డిని శలువతో ఘనంగా సన్మానించారు మెమోంటోను అందజేశారు డి.ఎస్.పి వెంకటేశ్ సీఐ అరుణకుమార్ మర్పల్లి ఎ స్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ నాయకులు జైహింద్‌రెడ్డి రవి లక్ష్మి రాహుల్ రఘుప తిరెడ్డి నర్సింహారెడ్డి నర్సింలు ప్రతాప్ కృష్ణయ్య విష్ణువర్దన్‌రెడ్డి నర్సింహ వినోద్ వివో రాజు శ్రైలం అన్నతయ్య రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షులుగా ఎన్నికైన లేకి రమేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అందోల్ నియోజకవర్గం కుర్మసంఘం అధ్యక్షులుగా రమేష్

అల్లాదుర్గం, ఫిబ్రవరి22 ప్రభాతవార్త:
మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం కుర్మ సంఘం అధ్యక్షులుగా లేకి రమేష్ ఎన్నికయ్యారు. అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి రమేష్‌ను నియోజకవర్గ కుర్మ సంఘం అధ్యక్షులుగా జిల్లా కుర్మ సంఘం బూరుగడ్డ నగేష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని కుర్మ సంఘం వారు ఆర్థికంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారని, వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కుర్మ సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నుకున్నందు

వడ్డేపల్లిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ గత ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితుడినే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బెల్టుషాపులను రద్దు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, భూమి ఉన్న రైతులతో పాటు కౌలురైతులకు ఏడాదికి రూ. 15 వేలు, భూమి లేని రైతులకు ఉపాధి కూలీలకు ప్రతి ఏటా రూ. 12 వేలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్నాల శ్రీనివాస్, ఐలపురం కనకయ్య, సుధాకర్, పడాల రాములు,పడాల మల్లేశం, మద్దెల స్వామి, లాలు, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బెజ్జంకి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాగుల మొండయ్య, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య,మండల కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి ఎంపిఓ దమ్మని రాము, మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి కోమిరే మల్లేశం, ఉప సర్పంచ్‌లు బామండ్ల తిరుమల,బండిపల్లి సంపత్, ఎఎంసి డైరెక్టర్ మాచం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పంటల సాగు విధానాన్ని పరిశీలించిన నర్సంపల్లి రైతులు

బెంగళూరులో పూల తోటలను పరిశీలిస్తున్న నర్సంపల్లి గ్రామ రైతులు

ములుగు, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ములుగు మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి మధుసూదన్‌రెడ్డితో పాటు 25 మంది రైతులు పాల్గొన్నారు. 2023 సంవత్సరానికిగానూ జాతీయ ఉద్యానవన పంటల మేళాలో ఆయా రకాల పండ్లు, పూలు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, తైలాలు, కొత్తరకం పంటలతో వైవిధ్యత ఆధునిక పంటల సాగు విధానాలు, దిగుబడి శాస్త్రీయ పద్ధతులలో అన్ని రకాల పంటలను వివిధ క్షేత్రాలలో రైతులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగాచూసి అక్కడఉన్న శాస్త్రవేత్తలను పలు సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి రామలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి

రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్

తిమ్మారెడ్డిపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ పట్టణాలకు ధీటు గా పల్లెలను అభివృద్ధి చేస్తున్నరని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. బుధవారం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, గిరాయిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణం పనులకు ఆయా గ్రామాల సర్పంచులు మల్లమారి రవీందర్, సంజీవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం కెసిఆర్ గెలుపొందిన తర్వాత ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తిమ్మారెడ్డిపల్లిలో గ్రామ పంచాయతీ నిధుల నుండి మురికి కాలువల నిర్మాణం, గిరాయిపల్లిలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మంచాల కనకరాములు, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్, స్వామి, కనకసేన, పద్మరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ మండల ఇన్‌చార్జిగా కుంచం రవి

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ఎన్ఎస్‌యుఐ మండల ఇన్‌చార్జిగా కుంచం రవిని బుధవారం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ నియామక పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నాకు పదవి రావడానికి సహ కరించిన సిద్దిపేట జిల్లా ఎస్సీ సేల్ అధ్యక్షుడు కొండపాక విజయ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రవీంద్రనగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ మంద కొమురయ్య, పవన్, నరేష్, వినయ్, రాకేష్, నవీన్ పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మర్పడ్గ గ్రామానికి చెందిన అకారం మల్లేశం అప్పులబాధతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండపాక విజయ్ కుమార్ అన్నారు. కొద్ది రోజుల క్రితం అప్పుల బాధతో మల్లేశం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కొమ్ము(ముంబాయి) మల్లేశం పంపించిన రూ॥ 5 వేలను అందించారు. అప్పులబాధతో ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. రైతుల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలేనన్నారు. పెద,మధ్యతరగతి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడ్డకొండ రవీందర్, వీర బ్రహ్మం, శంకర్, కుంచం రవి, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వరస్వామి రథోత్సవం

మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లోగల శ్రీ ఉమామహేశ్వరస్వామి రథోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో శివపార్వతులకు విశేష పూజలు, హోమాలు నిర్వహించి వేద పండితుల మంత్రోశ్చారణలు, భాజాభజంత్రీల మధ్య శివపార్వతుల విగ్రహాలను రథంపై ఉంచి పురవీధులగుండా శివ నామ స్మరణతో జయజయ ధ్వానాల మధ్య రథం ముందుకు సాగింది. రథం లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ఇదిలాఉండగా మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఎంపిటిసి గోలి నరేందర్, ప్రధానఅర్చకులు వెంకటనర్సింహశర్మ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఐదురోజులపాటు ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు అప్పటి ప్రభుత్వాలు ఆలయానికి ఇచ్చిన భూములపై వచ్చే డబ్బులతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్‌గుప్త, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్ రజిత శ్రీనివాస్, గ్రామస్తులు యాదవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ర్యాకల నర్సింలు, బొగ్గుల చంద్రం, గడీల చంద్రం, ఆంజనేయులు, లక్ష్మయ్య, స్టార్ యూత్ సేవాదళ్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, రుక్మారెడ్డి, రాముగౌడ్, సురేష్‌గౌడ్, చారి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



అంగడికిష్టాపూర్‌లో ఉమామహేశ్వరస్వామి రథోత్సవం దృశ్యం

ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నంగునూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం మండల పరిధిలోని మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాలలో అలాగే రాజగోపాల్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంఈవోగా సాత్విక, ప్రధానోపాధ్యాయులుగా రేణుక, హేమాచందర్ వ్యవహరించారు. రాజగోపాల్‌పేటలో కలెక్టర్‌గా సంజన, డీఈవోగా సాహిత్య, డిప్యూటి డీఈఓగా సుశాంత్, ఎంఈవోగా గాయత్రి, ప్రధానోపాధ్యాయులుగా మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా సాయికృష్ణల వ్యవహరించారు. కార్యక్రమం లో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఐనాపూర్‌లో...

ఐనాపూర్‌లో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

కొమరవెల్లి మండల పరిధిలోని ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్య బోధన చేశారు. ఎంఈవోగా మాన్విత్, ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, పిఈటిగా సాయికృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులుగా సతీష్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వరూపరాణి, ఉపాధ్యాయులు రాధాభాయ్, కళ్యాణి, సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, మెరుగు నరేష్, జైన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

26న ఏడుపాయలలో నాట్య కళా ప్రదర్శన

-ఆలయ కమిటీ చైర్మన్, ఈఓ

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలంలోని ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయంలో ఈ నెల 26వ తేదీన శ్రీదేవి నృత్యాలయ ఆధ్వర్యంలో నాట్య కళా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఒ సార శ్రీనివాస్‌లు తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే కళా ప్రదర్శన కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, మెదక్, నర్సాపూర్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిలు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. కళాప్రదర్శనను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు సూచించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన కమ్మరి పుష్పమ్మ(65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి, సర్పంచ్ అశోక్, గణేష్‌పల్లి సర్పంచ్ మంజులశ్రీరాములు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. వీరితోపాటు ఉపసర్పంచ్ స్వామి, రైతు కమిటీ కో-ఆర్డినేటర్ జాలని బాల్‌నర్సయ్య, ఆత్మ డైరెక్టర్ రాములుగౌడ్, కుమార్ ఉన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

కౌడిపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పేద, బహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయలపూర్‌లో రూ.70లక్షలతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డును ప్రారంభించడంతో గ్రామంలో ఎస్సిల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.20 లక్షలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదబడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్,ఎంపిపి రాజు, రైలాపూర్ సర్పంచ్ షేకులు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయాముద్దీన్ రాయిలాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి , నాగ్సన్‌పల్లి సర్పంచ్ ఎల్లం ఎంపిటీసల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే జరిమానా

అల్లాదుర్గం, ఫిబ్రవరి22 ప్రభాతవార్త:

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే రూ.1000 జరిమానా వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో కార్యాలయం నుండి ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ అయ్యా యి. సర్పంచులు తగిన చర్యలు తీసుకోవాలని, చిల్లర కొట్లు, చికెన్ సెం టర్ల వద్ద, కల్లు కాంపౌండ్‌ల వద్ద ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడితే రూ. 1000 జరిమానా వేయడం జరుగుతుందన్నారు. సర్పంచులు గ్రామాల్లో చాటింపు వేయించి గ్రామస్థులకు తెలియజేయాలని సూచనలు జారీ చేశా రు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడే వారు రోడ్లపైన, మురికి కాలువల్లో వేయరా దని, వేస్తే ప్రభుత్వ పరంగా జరిమానా వేసి వారిపై చర్యలు తీసుకోబ డునని డీపీవో కార్యాలయం ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

మాట్లాడుతున్న ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

-మండల పరిషత్ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ

శివ్వంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: అడవుల పరిరక్షణవల్ల పర్యావరణం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. వాతావరణం పునరుద్ధరణ, జీవనోపాధి అనే అంశంపై మండల పరిధిలోని దొంతి, మగ్దూంపూర్ పరిధిలో గల రైతు వేదికలో అటవీ శాఖ ఆధ్వర్యంలో రైతులకు, విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లడుతూ అటవీ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రమంతటా ప్రభుత్వం పర్యావరణం కోసం దశల వారిగా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అడవులను రిక్షిస్తేనే వర్షాలు బాగా కురవడమే కాకుండా మానవ మనుగడ సాధ్యమవుతుందని హరికృష్ణ అభిప్రాయపడ్డారు. హరితహారం కార్యక్రమం కూడా శివ్వంపేట మండలంలో వంద శాతం విజయవమైందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రవి ప్రసాద్, నర్సాపూర్ రేంజ్ అధికారి అంబర్‌సింగ్, రవిప్రసాద్, రామ్మోహన్, వీపీ. హరిప్రసాద్, మూర్తి, దొంతి సర్పంచి ఫణిశశాంక్ శర్మ, ఎంపీటీసీ సభ్యులు కోదాస్ లక్ష్మీకుమార్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, ఉప సర్పంచి సత్యనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ ముత్యాలు, గ్రామ పంచాయితీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉంటారు.

ప్రతి ఒక్కరూ సమాజానికి సహకారం అందించాలి

మాట్లాడుతున్న కల్వకుంట్ల వంశీధర్‌రావు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : స్వర్గీయ కల్వకుంట్ల రంగారావు పేరున కెఆర్‌ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కెఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షులు కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 420 మంది విద్యార్థులకు క్రీడా సామాగ్రి, క్రీడ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను సైతం ఇదే పాఠశాలలో చదువుకున్నానని పూర్వ విద్యార్థిగా విద్యార్థులకు తన వంతు సహాయంగా ఈ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలోకి ఎదిగిన ప్రతి ఒక్కరూ సమాజానికి తన వంతు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిగా భవిష్యత్‌లో పాఠశాలకు మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుందర్, పూర్ణిమ ఎల్లం యాదవ్, కొండం రాజ్‌కుమార్, పబ్బోజి దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య, ఇంచార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామానికి చెందిన నిరుపేద వివాహ నిమిత్తం రాష్ట్ర అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎట్ల సోమిరెడ్డి ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి సూచన మేరకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. అలాగే మండల వైస్ ఎంపిపి రేణుక వేణుగోపాల్‌చారి రూ.4 వేలు, మాజీ సర్పంచ్ లావుడియా వీర నాయక్ ఒక క్వింటాల్ బియ్యం అందించారు. కార్యక్రమంలో ఎర్రబాబు, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు చిలక వెంకటయ్య, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లేశం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని నూతన వధువు వివాహ నిమిత్తం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాలమేరకు బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, స్వామి, నందు, రాములు, సంజీవ్, రాజు, కుమార్, మహేష్, యాదగిరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు మండల పరిధిలోని మోతే గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబీకులకు బుధవారం బియ్యం అందజేశారు. ఎల్లయ్య, బిక్షపతిలు గత కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలలో చొప్పున క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్, యాదయ్య, రవి, రంజిత్, నరేష్‌రెడ్డి, చంద్రం, భాస్కర్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

టేక్మాల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాద్లూర్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ గ్రామానికి చెందిన మంగలి శివరాజ్(42) అదే గ్రామానికి చెందిన యండి వాహబ్‌తో కలిసి బైక్(ఎపి23ఎయఫ్7326)పై ఏడుపాయలకు వెళ్లారు. మంగళవారం రాత్రి తిరిగి వస్తుండగా కాద్లూర్ సమీపంలో శివరాజ్ బైక్‌ను అతివేగంగా ఆజాగ్రత్తగా నడపడం వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోనపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో ఇద్దరిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో శివరాజ్ మృతి చెందినట్లు తెలిపారు. తీవ్రగాయాలైన వాహబ్‌ను సంగారెడ్డి ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు వారు చెప్పారు. మృతుడి తమ్ముడు శరణప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలను చూపుతున్న అత్తు

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమామ్(అత్తు)

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

కబ్జాకు గురువుతున్న ప్రభుత్వ పాఠశాల స్థలా లను కాపాడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారు లపై ఎంతైనా ఉందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం లోని బాలాజీ గార్డెన్ ఆనుకొని ఉన్న ముదిరాజ్ భవన్ పక్కన ఇందిరానగర్ కాలనీలో ఎంపిపి పాఠశాల కొన్ని నెలలు మూసివేశారు. పాఠశాల భవనా నికి ఆనుకొని ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఇదే అదునుగా భావించిన కొందరూ రాజకీయ నాయకుల అండతో ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలాన్ని ముదిరాజ్ సంఘందేనని గోడలపై రాశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలంలో సంఘం నిర్మాణం ఎలా చేపడుతారని ప్రశ్నించారు. పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఓ కులాసంఘానికి ఏలా కేటాయిస్తారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ అధికారులు స్పందించి మూసి వేసిన స్కూల్‌ను తిరిగి తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలానికి కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు.

మూగజీవాలకు నట్టల నివారణ మాత్రల పంపిణీ

బెజ్జంకి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు బేగంపేట, తోటపల్లి గ్రామాల్లో మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నట్టల నివారణ మాత్రలు పంపిణీచేశారు. ఎంపిపి నిర్మల, జడ్పీటిసి కవిత మాట్లాడుతూ గొ ర్రె కాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రెకాపరులు ఎప్పటికప్పుడు పశువైద్యాధికారుల సూచనలు పాటిస్తూ మూగజీవాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ద్యావనపల్లి మంజుల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, బోనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ

మర్కుక్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం శ్రీసాయి అన్న పూర్ణ ట్రస్టు వారు రాగిజావ అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి బుధవారం విద్యార్థులు రాగి జావ తాగేందుకుగానూ స్టీల్ గ్లాసులను స్థానిక సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్